క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

సిరికొండ: మండల కేంద్రానికి చెందిన బాధితురాలు మోర్తాడ్ రాంబాయికి రూ.2 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాన్‌సింగ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు రాజకిషన్, రాజేందర్, రూపేష్ పాల్గొన్నారు.

ఎవరి ప్రయోజనాల కోసం 'దశాబ్ది'

డిచ్‌పల్లి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ 9 ఏళ్ల పాలనలో ఎవరి ప్రయోజనాలు నెరవేర్చారని దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్నారని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య ప్రశ్నించారు. డిచ్‌పల్లి మండల కేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పిన కేసీఆర్ ఆయనే సీఎం పదవి చేపట్టారని విమర్శించారు. దళితులకు 3 ఎకరాల భూపంపిణీ, నిరుద్యోగ భృతి, తదితర హామీలను గాలికొదిలేసి అన్ని వర్గాలను సీఎం కేసీఆర్ మోసం చేశారని విమర్శించారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

డిచ్‌పల్లి: నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ దీక్షా దివస్ పేరుతో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం డిచ్‌పల్లి తహసీల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తహసీల్దార్ పి.శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. ప్రజాపంథా రూరల్ సబ్ డివిజన్ కార్యదర్శి సాయగౌడ్, నాయకులు కిషన్, మోహన్, అనురాధ, ఆమని పాల్గొన్నారు.

చెరుకు రైతులను ఆదుకోవాలి

నిజామాబాద్ సిటీ: చెరుకు పండించే రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, వరి ధాన్యం విక్రయించిన రైతులకు డబ్బులు వెంటనే వారి ఖాతాలలో జమ చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ ఆల్ ఇండియా కార్యదర్శి కొండెల సాయారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం నిజామాబాద్ రూరల్ మండలం సారంగపూర్ షుగర్ ఫ్యాక్టరీ ఆవరణలో భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో నాలుగు జిల్లాలకు చెందిన చెరుకు రైతుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సాయారెడ్డి మాట్లాడుతూ.. సారంగపూర్ చక్కెర ఫ్యాక్టరీని ప్రభుత్వ నడిపేందుకు ముందుకు రావటంలేదని, దాంతో ఫ్యాక్టరీలో ప్రభుత్వ వాటా ధనం రూ.50 లక్షలు వాపస్ చేసి ఫ్యాక్టరీని తామే నడుపుకుంటామని అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వంపై 9 మంది చెరుకు రైతులు హైకోర్టులో కేసు వేయగా కోర్టు తమ అభ్యర్థనను స్వీకరించటం జరిగిందన్నారు. నాలుగు జిల్లాలో రైతుల సభ్యతం వేగవంతం చేయాలన్నారు. లక్షల సంఖ్యలో రైతులకు సంఘంలో సభ్యత్వం కల్పిస్తే సంఘానికి ఎంతో బలం చేకూరుతుందన్నారు. సంఘ్ జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి, తెలంగాణ చెరుకు విభాగ్ కన్వీనర్ ఆనంద్‌రావు, ఉపాధ్యక్షులు సూర్యరెడ్డి, సాయరెడ్డి, కోశాధికారి భూమారెడ్డి, కార్యదర్శి కాపు వినయ్‌కుమార్, యూత్ ప్రముఖ్ సాయినాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

పరామర్శ

ఖలీల్‌వాడి: రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండటంతో మాజీ మేయర్, కాంగ్రెస్ నాయకులు ధర్మపురి సంజయ్ పరామర్శించారు. ఆసుపత్రిలోని డాక్టర్లతో ప్రభాకర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యాన్ని అందించమని డాక్టర్లకు సూచించారు. వారి కుటుంబసభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పి అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

ఘనంగా ఇందూరు విజయ యాత్ర

నిజామాబాద్ సిటీ: నగరంలో మంగళవారం రాత్రి శంకర విజయేంద్ర సరస్వతి స్వామి ఇందూరు విజయ యాత్ర ఘనంగా కొనసాగింది. ఆర్యవైశ్య సంఘం(పట్టణ) సౌజన్యంతో నగరంలోని పెద్దబజార్ చౌరస్తాలో మొదలై పెద్ద రాంమందిర్ బ్రహ్మపురి వరకు శోభాయాత్ర కొనసాగింది. అనంతరం బడా రాంమందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వామిజీ భక్తులకు ప్రవచనాలు వినిపించారు.

28న జగన్నాథ రథయాత్ర మహోత్సవం

నిజామాబాద్ సిటీ: నగరంలో ఈ నెల 28న ఇస్కాన్ కంఠేశ్వర్ ఆధ్వర్యంలో జగన్నాథ రథయాత్ర మహోత్సవం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. రథయాత్ర 28న సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 వరకు కొనసాగుతుందని, యాత్ర నీలకంఠేశ్వర ఆలయం నుంచి ప్రారంభమై వినాయక్‌నగర్‌లోని విజయలక్ష్మీ ఫంక్షన్‌హాల్ వరకు కొనసాగుతుందని తెలిపారు. అనంతరం ఫంక్షన్ హాల్‌లో భజనలు, కీర్తనలు జరుగుతాయన్నారు.

అత్యవసరంలో నేనున్నానని..

ఖలీల్‌వాడి: రక్తం అవసరం ఉందని తెలిస్తే చాలు ఎలాంటి పరిస్థితిలో ఉన్నా వెంటనే స్పందించి అక్కడికి చేరుకుంటాడు. రక్తదానం చేసి వారికి భరోసా కల్పిస్తారు కమ్మర్‌పల్లి మండల కేంద్రానికి చెందిన నల్ల గణేష్‌గుప్తా. ఢిల్లీలో జరిగిన ఓ ఘర్షణలో చాలా మందికి రక్తదానం అవసరం ఉండటంతో ఆర్ఎస్ఎస్ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు రక్తం అవసరం ఉంటే రక్తం దానం చేసి తన స్నేహితులను ప్రోత్సహిస్తుంటారు. 16 ఏళ్లలో 34 సార్లు రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. రక్తదానం చేసినందుకు నిజామాబాద్ జీజీహెచ్‌లో వైద్యశాఖ సిబ్బంది కూడ సన్మానించారు.

గజిబిజిగా హనుమాన్ జంక్షన్

- వెలగని ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు
- ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని అధికారులు



హనుమాన్ జంక్షన్‌లో ఇష్టారాజ్యంగా వెళ్తున్న వాహనాలు

నిజామాబాద్ సిటీ : నగరంలో ముఖ్యమైన జంక్షన్లలో హనుమాన్ జంక్షన్(వినాయక్‌నగర్) ఒకటి. హైదరాబాద్ ప్రధాన రోడ్డు మార్గంలో ఉన్న ఈ చౌరస్తా మీదుగా నిత్యం వేలాది సంఖ్యలో వాహనాల రాకపోకలు సాగిస్తున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ చౌరస్తాలో ఏడాది క్రితం ట్రాఫిక్ సిగ్నల్ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. కాని దీనిని నేటికి ప్రారంభించకపోవటంతో ఏ వాహనం ఎటువైపు నుంచి వస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో ఇక్కడ తరుచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా రాత్రివేళలో చౌరస్తా దాటి ముందుకెళ్లాలంటే భయపడుతున్నారు.

రాత్రివేళల్లో ప్రమాదాలు..

వారంరోజుల క్రితం చౌరస్తాలో ఓ ఆటో బైక్‌ను ఢీకొనటంతో బైక్ ఉన్న ఇద్దరిలో ఒకరికి త్రీవంగా, మరొకరికి స్వల్పంగా గాయాలయ్యాయి. అలాగే గతంలో డిచ్‌పల్లి వైపునుంచి వచ్చిన ఓ లారీ ఈ చౌరస్తా నుంచి వంద ఫీట్ల రోడ్డువైపు మలుగింది. ఆ సమయంలో చౌరస్తాలో ఓ వైపు టీవీఎస్ వాహనంపై ఉన్న ఒకరిని లారీ వెనుకవైపు నుంచి ఢీకొన్న ఘటనలో అతనికి కాలు విరిగింది. మరో ఘటనలో బ్యాంక్‌కాలనీకి చెందిన ఒకరు వాకింగ్ చేస్తూ చౌరస్తా వైపు రాగా అదే సమయంలో ఓ బైక్ స్పీడ్‌గా వచ్చి అతడిని ఢీకొట్టగా అతని కాలు విరిగింది. రెండేళ్ల క్రితం డిచ్‌పల్లికి చెందిన ఒకరు టీవీఎస్‌పై చౌరస్తా దాటుతుండగా ఓ ఆటో ఇతడిని ఢీకొట్టడంతో అక్కడే మృతిచెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డాడు. ఇలా మరికొన్ని ప్రమాద ఘటనలు చోటుచేసుకున్నాయి.

సిగ్నల్ లైట్లు అమర్చినా..

హనుమాన్ జంక్షన్‌లో ప్రమాదాలు నిరోధించేందుకు మున్సిపల్, పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిగ్నల్ లైట్లను కొన్నేళ్ల క్రితం ఏర్పాటు చేశారు. కాని కారణం ఏమిటోగాని ఇప్పటికీ వీటిని ప్రారంభించలేదు. నిత్యం వేలాది సంఖ్యలో తిరుగుతున్న ఈ మార్గంపై ఉన్న చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్ లైట్లను వెంటనే ప్రారంభించాలని చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

ట్రాఫిక్ కంట్రోల్ చేయాలి



హనుమాన్ చౌరస్తా మీదుగా వెళ్లే వాహనాల సంఖ్య గత ఐదేళ్లుగా ఎంతో పెరిగింది. ఇక్కడ ట్రాఫిక్ సిగ్నల్ లైటింగ్ ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించకపోవటంతో తరుచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు తక్షణమే స్పందించి ట్రాఫిక్ సిగ్నల్ లైట్లను ఏర్పాటు చేయాలి.

– హరీష్‌రెడ్డి, బస్వాగార్డెన్

ప్రమాదాలు అరికట్టాలి



హనుమాన్ జంక్షన్‌లో ట్రాఫిక్ సిగ్నల్ మొదలుపెట్టకపోవటంతో తరుచుగా జరుగుతున్న ప్రమాదాలను అరికట్టాలి. ఈ చౌరస్తా మీదుగా 24 గంటలపాటు వాహనాల రాకపోకలు కొనసాగుతుంటాయి. ఏ వాహనం ఎటువైపు నుంచి వస్తుందో తెలియకుండా ఉంది. అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలి.

– సుబ్బారావు, వినాయక్‌నగర్

మోదీ హయాంలో అవినీతి రహిత పాలన



నగరంలో మాట్లాడుతున్న కేంద్ర మాజీ మంత్రి ప్రకాశ్ జవదేకర్

- అన్నివర్గాల అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉంది
- కేంద్ర మాజీ మంత్రి ప్రకాశ్ జవదేకర్

సుభాష్‌నగర్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం సుస్థిరత్వం, సమర్థ నాయకత్వం, సుపరిపాలన, అవినీతి రహిత పాలనను అందిస్తోందని కేంద్ర మాజీ మంత్రి, ఎంపీ ప్రకాశ్ జవదేకర్ పేర్కొన్నారు. మంగళవారం మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా నగరంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఎన్‌డీఏ ప్రభుత్వం పేదలు, రైతులు, పీడితులు, వంచితులు, ఎస్సీ, ఎస్టీ, ఇతర అన్నివర్గాల ప్రజల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. చట్టాలను కఠినతరం చేసి, వాటిని పక్కాగా అమల్జేస్తూ అవినీతిపై పోరాటాన్ని కొనసాగిస్తోందన్నారు. మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుకే ప్రథమ ప్రాధాన్యతనిచ్చిందని వివరించారు. 23 పంటలకు ఇటీవల పంటల కనీస మద్దతు ధరను గణనీయంగా పెంచిందని చెప్పారు. సమావేశంలో ఎంపీ అరివ్వింద్ ధర్మపురి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, నాయకులు బస్వా లక్ష్మీనర్సయ్య, అల్జాపూర్ శ్రీనివాస్, వడ్డీ మోహన్‌రెడ్డి, దినేష్ కులాచారి, గద్దె భూమన్న, న్యాలం రాజు, ప్రవంతిరెడ్డి, స్వామి యాదవ్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



ఎయిర్‌పోర్ట్‌పై రాష్ట్రం నిర్లక్ష్యం

మనోహరాబాద్, కొలిప్యాక్, జక్రాన్‌పల్లి, తొర్లికొండ గ్రామాల శివారులోని ఎయిర్‌పోర్టు ప్రతిపాదిత స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఎయిర్‌పోర్టు కోసం స్థలం అనుకూలంగా ఉందని, అన్ని అనుమతులు వచ్చాయని రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తోందని, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం వస్తే ఎయిర్‌పోర్టు స్థాపనకు కృషి చేస్తామన్నారు.

బీజేపీ విజయం ఖాయం

జక్రాన్‌పల్లి : తెలంగాణలో రానున్న ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని ప్రకాశ్ జవదేకర్ పేర్కొన్నారు. మంగళవారం జక్రాన్‌పల్లి మండలంలోని కలిగోట్‌లోని గురడికాపు రెడ్డి సంఘంలో బీజేపీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణాను అప్పుల తెలంగాణాగా మార్చారని తెలిపారు. తెలంగాణాలో బీజేపీ అధికారంలోకి వచ్చేందుకు కృషి చేయాలని, బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు.

అమరవీరుల పార్క్‌లో వాకింగ్

నిజామాబాద్ సిటీ : ఎంపీ ప్రకాశ్ జవదేకర్ పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు సోమవారం రాత్రి నిజామాబాద్‌కు చేరుకున్నారు. ఆయనకు మార్నింగ్ వాకింగ్ చేసే అలవాటు ఉండటంతో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్యతో కలిసి నగరంలోని అమరవీరుల పార్కుకు వచ్చారు.

ఏడాదిలోపు పూర్తి కావాలి

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ డిచ్‌పల్లి రైల్వే లైన్‌పై నిర్మిస్తున్న ఆర్‌వోబీ పనులు వచ్చే సంవత్సరం మే వరకు పూర్తి చేయాలని ఎంపీ ప్రకాశ్ జవదేకర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరశివారు మాధవనగర్ వద్ద జరుగుతున్న పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఇక్కడ ఆర్‌వోబీ పూర్తయితే నిజామాబాద్, మహారాష్ట్ర ప్రాంతాల వాసులకు ఉపయోగంగా ఉంటుందన్నారు.

మాధవనగర్ వద్ద ఆర్‌వోబీ పనులను పరిశీలిస్తున్న నేతలు



మహిళల సంక్షేమానికి ప్రాధాన్యం

- ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్



ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్

డిచ్‌పల్లి: దేశంలోనే ఎక్కడాలేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ మహిళల అభివృద్ధికి సీఎం కేసీఆర్ అత్యంత ప్రాధాన్యత నిస్తున్నారని ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం డిచ్‌పల్లి కేఎన్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఆడబిడ్డ పుట్టిందంటే అమ్మో ఆడబిడ్డ అని ఆందోళన చెందేవారు.. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి ఆడబిడ్డల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. త్వరలో 'గృహలక్ష్మి' పేరిట ఇల్లు నిర్మించుకునేందుకు రూ.3 లక్షల ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు. మహిళల కోసం ప్రవేశ పెట్టిన పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఆర్డీవో రవి, డీసీఎంఎస్ చైర్మన్ సాంబరిమోహన్, జెడ్పీటీసీలు బాజిరెడ్డి జగన్, దాసరి ఇందిర పాల్గొన్నారు. రూరల్‌నియోజకవర్గంలో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన 40 మందికి ప్రశంసాపత్రాలు అందజేశారు.

70 దేవాలయాలకు రూ.130 కోట్లు

సిరికొండ: నియోజకవర్గంలో 70 దేవాలయాలకు రూ.130 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు బాజిరెడ్డి గోవర్ధన్ తెలిపారు. న్యావనందిలో రూ.45 లక్షలతో నిర్మించిన సీతారామాంజనేయ స్వామి ఆలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ ప్రాంత వాసిగా తనకు అన్ని బాధలు తెలుసని అందుకే ఎక్కడ ఏం కావాలో ఆ పనులను చేయిస్తున్నట్లు తెలిపారు. జెడ్పీటీసీ మాన్‌సింగ్, వైస్ ఎంపీపీ రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

'అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు'



నిజామాబాద్‌నాగారం: కుల సర్టిఫికెట్ తీసుకొని మాపై దాడులు చేయాలని చూస్తే సహించేది లేదని గోసంగి సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లెల సాయి చరణ్ అన్నారు. మంగళవారం ప్రెస్ క్లబ్‌లో మాట్లాడారు. ఆర్మూర్, భీంగల్‌లలో బుడగ జంగాలు మా కుల సర్టిఫికెట్ తీసుకొని ఉద్యోగాలు, కుల సంఘ భవనాలతో పాటు అన్ని ప్రభుత్వ పథకాలలో లబ్ధి పొందుతూ మా నిజమైన గోసంగి కులస్తులకు తీరని అన్యాయం చేస్తున్నారని అన్నారు. బోధన్‌కు చెందిన గంధం రాజేష్ అనే బుడగ జంగాల కులానికి చెందిన వ్యక్తి తాను గోసంగి సంఘానికి సంబంధించిన కుల ధ్రువీకరణ పత్రాలు సంపాదించుకొని మాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర కన్వీనర్ జెన్నారపు రాజేష్, రాష్ట్ర అధ్యక్షులు సర్దని గంగ నర్సయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సుక్క భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

మాది మహిళా సంక్షేమ ప్రభుత్వం

- అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే గణేశ్ గుప్తా

నిజామాబాద్‌నాగారం: మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ, పోలీస్ శాఖలో, మార్కెట్ కమిటీలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మహిళల రక్షణ కోసం 24 గంటలూ కృషి చేస్తున్నామని... మాది మహిళ సంక్షేమ ప్రభుత్వమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శ్రీరామ గార్డెన్‌లో తెలంగాణ మహిళ సంక్షేమ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా వృద్ధి సాధించాలని వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. మహిళల కోసం చేపట్టిన పథకాల గురించి వివరించారు. నగర మేయర్ దండు నీతూ కిరణ్, రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలు సూదం లక్ష్మీ , ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకురాలు ప్రతిమా రాజ్, నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణను కేసీఆర్ కుటుంబమే దోచుకుంది

- పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్



మాట్లాడుతున్న మహేష్‌కుమార్‌గౌడ్

ఖలీల్‌వాడి: తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ కుటుంబమే దోచుకుందని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని 21, 51 డివిజన్లలో నగర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాత్‌సే హాత్ జోడో యాత్రలో భాగంగా గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులు, బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఇంటింటికి వివరించారు. ఈ సందర్భంగా గాజులపేట వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ.3 లక్షల కోట్ల అప్పులు చేసిందన్నారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్ బిన్ హుందాన్, ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణు,తదితరులున్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,200	వెండి (కిలో)	76,0000
22 క్యారెట్స్	56,425		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	36	60	క్యాప్సికం	50	70
బెండకాయ	20	40	గాజరుగడ్డ	30	50
బీరకాయ	30	50	పచ్చిమిర్చి	60	80
దొండకాయ	25	50	దోసకాయ	10	20
బీర్నీసుకాయ	150	200	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిగడ్డ	15	40
వంకాయ	20	40	గోబిపువ్వు	30	50
పాలకూర	30	50	బీట్‌రూట్	30	50
మెంతికూర	50	70	గోరు చిక్కుడు	40	60
కొత్తిమీర	50	70	చిక్కుడుకాయ	50	70
పుదీనా	50	70			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	240
		లైవ్	180
స్కిన్‌లెస్	280	మటన్	800

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా పిషియన్)

స్క్రీన్-1	కౌషిక్‌వర్మ- 10.50 ; పరేషాన్-4.30 ; విమానం-1.30, 7.30 ఇంటింటి రామాయణం -10.30
స్క్రీన్-2	టక్కర్ -10.50 ,7.30 మేమ్ ఫేమస్ - 01.35 విమానం -4.30 అన్‌స్టాపబుల్ -10.20
స్క్రీన్-3	ట్రాన్స్‌ఫార్మర్స్ -11.00,4.40, 7.30,10.30,10.40 యూనివర్సిటీ -1.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	విమానం -11.10,4.50,10.35 జర హాట్‌కే జర బచ్‌కే(హిందీ)-1.55 టక్కర్ -7.35
స్క్రీన్-2	టక్కర్ -10.15 3డీ-ట్రాన్స్‌ఫార్మర్స్(ఇంగ్లీష్) - 1.15, 4.10, 7.05, 10.00
స్క్రీన్-3	అన్‌స్టాపబుల్ -11.10 7.45 పరేషాన్ -1.45 స్పైడర్‌మాన్- (ఇంగ్లీష్) -4.40 మేమ్ ఫేమస్ -10.20
స్క్రీన్-4	కౌశిక్‌వర్మ -11.05 ఇంటింటి రామాయణం -4.20,7.15 జర హాట్‌కే జర బచ్‌కే(హిందీ) -10.10
దేవి	బిచ్చగాడు2
నటరాజ్	ట్రాన్స్‌ఫార్మర్స్
లలితామహల్	టక్కర్
విజయ్	అన్‌స్టాపబుల్

సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనులు



నిజామాబాద్‌నాగారం: ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని నగర మేయర్ దండు నీతూకిరణ్ అన్నారు. మంగళవారం నగరంలోని పలు డివిజన్లలో సీసీ రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. స్థానిక కార్పొరేటర్లు పంచరెడ్డి ప్రవళిక, సుధీర్, మాస్టర్ శంకర్ పాల్గొన్నారు. అలాగే నగరంలోని శానిటేషన్ జోన్- 2 కార్యాలయాన్ని మంగళవారం మేయర్ ఆకస్మికంగా సందర్శించి కార్మికుల హాజరు పట్టికను తనిఖీ చేశారు. కార్మికులు సమయపాలన పాటించాలని సూచించారు.

'విజయ్' విద్యార్థినుల ప్రతిభ



నిజామాబాద్‌నాగారం: తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఫుట్‌బాల్-2023 పోటీలు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మే 22 నుంచి 24 వరకు మూడు రోజుల పాటు జరిగాయి. ఈ పోటీలలో నిజామాబాద్ నగరంలోని విజయ్ హైస్కూల్‌కు చెందిన 8వ తరగతి విద్యార్థిని సీహెచ్ జాహ్నవి, 7వ తరగతి విద్యార్థిని సీహెచ్ హరిణిలు తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పతాకాన్ని అందుకున్నారు. మంగళవారం స్కూల్ వ్యవస్థాపకులు డా.అమృతలత, కరస్పాండెంట్ ప్రభాదేవి విద్యార్థినులను అభినందించారు.

ప్రతిభ కనబరిస్తేనే ఉద్యోగాలు



నిజామాబాద్‌అర్బన్: విద్యార్థులు తాము ఎంచుకున్న రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిస్తేనే ఉద్యోగాలు వస్తాయని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరాం కుమార్ అన్నారు. మంగళవారం పాలిటెక్నిక్ కళాశాలలో కోర్సులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సాంకేతిక విద్యపైన దృష్టి సారించే వారు తక్కువ సమయంలోనే జీవితంలో స్థిరపడతారని అన్నారు.

నేటి నుంచి పాలిటెక్నిక్ ప్రవేశాలకు కౌన్సిలింగ్

కళాశాలలో ప్రవేశానికి సంబంధించిన పాలిసెట్ కౌన్సిలింగ్ ప్రక్రియ ఈ నెల 14వ తేది నుంచి ప్రారంభమవుతుందని ప్రిన్సిపాల్ శ్రీరాంకుమార్ తెలిపారు. అన్ని ధ్రువీకరణ పత్రాలతో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు రావాలని సూచించారు.

సంక్షిప్తం

పత్తిపంటపై రైతులకు అవగాహన

డిచ్‌పల్లి: ఆరేపల్లి, ముల్లంగి(ఐ) గ్రామాల్లో మంగళవారం వ్యవసాయాధికారులు పత్తిపంటపై అవగాహన కల్పించారు. ఏడీఏ ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ.. అనుమతి లేని గ్లెసైల్ పత్తి పండించరాదని, ఎవరైనా ఆ పత్తి విత్తనాలను సరఫరా చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతి ఉన్న బీ-42 హైబ్రిడ్ పత్తి రకాలను సాగు చేసుకోవాలని సూచించారు. మండల వ్యవసాయాధికారి రాంబాబు, ఏఈవోలు పాల్గొన్నారు.

పనులు చేశా.. బిల్లులు చెల్లించండి

నిజామాబాద్‌నాగారం: మాక్లూర్ మండలంలోని మాదాపూర్‌లో సీసీ రోడ్డు పనులు పూర్తి చేశానని... బిల్లులు చెల్లించాలని గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ బొంతల చంద్రశేఖర్ రావు కోరారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. సీసీ రోడ్డుకు సంబంధించిన నిధులు గ్రామ పంచాయతీ ఖాతాలో జమ అయ్యాయని, సర్పంచ్, ఉప సర్పంచ్, కార్యదర్శులు బిల్లులు ఇవ్వడం లేదన్నారు. చెక్ ఇవ్వడానికి కూడా తిప్పుకుంటున్నారన్నారు. ఇదే విషయాన్ని డీపీవోకు, జిల్లా కలెక్టర్‌కు విన్నవించిన్నట్లు తెలిపారు.

సీసీ కెమెరాలకు మరమ్మతులు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాతో పాటు పలుచోట్ల గతంలో అమర్చిన సీసీ కెమెరాలకు మంగళవారం మరమ్మతులు చేపట్టారు. నాలుగైదు సీసీ కెమెరాలు నూతనంగా ఏర్పాటుచేశారు. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో రూ.లక్ష వెచ్చించి సీసీ కెమెరాలను బాగు చేయించారు. పోలీసుల సూచనల మేరకు మరమ్మతులు చేపట్టామని వీడీసీ ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రతినిధులు జనార్దన్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, దండు నర్సయ్య, సర్పంచి క్యాతం రవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఒకే భవనం.. రెండు పాఠశాలలు

నిజామాబాద్‌అర్బన్: సుభాష్‌నగర్ ప్రాంతంలోని నారాయణ పాఠశాలలో లిబర్టీ స్కూల్ పేరుతో అడ్మిషన్లు చేస్తున్నారని, ఒకే భవనంలో రెండు పాఠశాలలు ఎలా అడ్మిషన్లు చేస్తారని విద్యార్థి సంఘాల నేతలు ప్రశ్నించారు. ఈ విషయంపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని నేతలు డిమాండ్ చేశారు. ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

అనుమతిలేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్‌అర్బన్: జిల్లాలో అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని టీవీయూవీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమావత్ లాల్‌సింగ్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో మాట్లాడారు. చర్యలు తీసుకోకపోతే ఆందోళన బాట పడతామని హెచ్చరించారు. నాయకులు అజయ్, భాస్కర్ పాల్గొన్నారు

ఫిట్‌నెస్ లేని బస్సులను సీజ్ చేయాలి

నిజామాబాద్‌అర్బన్: జిల్లా వ్యాప్తంగా ఫిట్‌నెస్ లేని ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులను సీజ్ చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్‌టీవోకు వినపతి పత్రం ఇచ్చారు. నాయకులు నిజామాబాద్ పవన్, మనోజ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించండి

నిజామాబాద్‌అర్బన్: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలని మంగళవారం డీఈవోకు పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు రాజేశ్వర్ వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఎస్‌కే అఫర్, అనిల్, నవీన్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.